19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 22 మార్చి 2025 పేజీలు : 8

## ఈబీసీ వర్గాలకు రాజీవ్ వికాస్ పథకం అమలు చేయాలి

◆ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 21 :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు గాను రుణాలు అందించే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడ వర్తింపజేయాలనీ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో రాజీవ్ యువ వికాస్ పథకం గూర్చి మాట్లాడారు.ప్రభుత్వం బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ వర్గాలలోని యువకులకు స్వయం ఉపాధికోసం ?5 లక్షల రుణాలు ఇచ్చి ఉపాధి మార్గాలా ద్వారా ప్రోత్సహించడం అభినందించాల్సిందేనని పేర్కొంటూ (ఆర్థికంగా వెనుక బడిన వారికీ) ఈబీసీ వర్గాల యువతకు సైతం కల్పించి వారిని ఆదుకోవాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఓసి లోని పేద, మధ్యతరగతి వర్గాల మనసులలో ఉన్న బాదను అర్థం



చేసుకొని రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హత కలిగించాలని ప్రభుత్వానికి విన్నవించిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఈబీసీ వర్గాలు అభినందనలు తెలిపాయి. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ఆర్థికంగా వెనుకబడిన కులాలకు అందించి స్వయం ఉపాధితో ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించిన జీవన్ రెడ్డికి ఆర్య వైశ్య మహాసభ హక్కుల పోరాట కమిటీ కన్వీనర్ ఉత్తూరి గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణలో ప్రతి పండుగకు

## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

◆రాష్ట్ర ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 21 :** తెలంగాణలోని ప్రతి ఒక్కరి పండుగల కు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.శాసనసభలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం భారీగా నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేసినట్టు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.గురువారం రాత్రి కాటారం లో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున ఇచ్చిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా మంత్రిదు ద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. జిల్లా ఎస్పీ ప్రవీణ్ కరే,కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ పాల్గొన్నారు. ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను మైనార్టీ



లకు అమలు చేస్తామని, ఇల్లు లేని వారికి గృహాలు మంజూరు చేస్తూ కలిసే సౌకర్యాలు కల్పిస్తామని శ్రీధర్ బాబు అన్నారు. గ్రామాలలో మసీదుల నిర్మాణంతో పాటు ముస్లిం సోదరుల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తామని మంత్రి అన్నారు. రాష్ట్ర జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం,సహనానికి ప్రతీక అని,సమాజంలో ఐక్యత,ప్రేమ,

2లో

రోడ్డు ప్రమాదాల నివారణలో

## ప్రజలు భాగస్వాములు కావాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

◆జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సురక్షిత ప్రయాణం అనే ప్రత్యేక కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 21:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో సురక్షిత ప్రయాణం అనే ప్రత్యేక కార్యక్రమని ప్రారంబించినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు( బ్లాక్ స్పాట్స్) ను నెషనల్ హైవే అథారిటీ అధికారులు మరియు పోలీసు అధికారులతో కలిసి ఎస్పీ సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అవసరం అని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 (బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించడం జరిగిందని వివిద శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించడం జరిగిందని, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించడంతో పాటు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కువగా ప్రధాన రహదారికి కలిసే రోడ్డుల వద్ద అధిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఎక్కువగా అవగాహన కల్పించాలన్నారు.అనంతరం ఎస్పీ ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను పరిశీలించి, రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, మార్పుల పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రమాదకర మలుపుల

2లో

సందడిగా అల్ఫోర్స్

## ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మార్చి, 21 :** విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని మరియు వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని ప్రముఖ గ్రంధకర్త కెప్టెన్.డా.బి. మధుసుధన్ రెడ్డి , విశ్రాంత ప్రిన్సిపాల్, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాఎం వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ మైదానంలో "ఫ్లిక్కర్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల భగత్నగర్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత



విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగు తుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటి పట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్ఠమైన దని గుర్తుచేస్తూ మనదేశం లో ఉన్నటు వంటి కళలు సాంప్రదాయాలు మరే దేశంలో అవలంబించరని చెప్పారు.విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని మరియు ప్రోత్సాహకాలను

2లో

నేరాల నియంత్రణ

## కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

◆డీఎస్పీ రఘు చందర్

◆ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**చురకలు విలేఖరి,జగిత్యాల, మార్చి, 21 :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,నేరాలను కట్టడి చేయవచ్చని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రార్థన మందిరాల్లో దొంగతనాల నివారణ గురించి జిల్లా పోలీసుల విజ్ఞప్తి మేరకు ఈరోజు బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో గల ఖుబ మసీద్ నందు



ఏర్పాటుచేసిన 10 సీసీ కెమెరాలను ముస్లిం కమిటీ పెద్దలతో కలసి డిఎస్పి రఘు చందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల

2లో

## తెలంగాణలో ప్రతి పండుగకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి...**సౌభ్రాతుత్వాన్ని పెంపొందించే పర్వదినమని తెలిపారు. ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబ డి ఉందని, రాష్ట్రంలోని ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కృషిచేస్తామని అన్నారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమ స్యలు పరిష్కరించాలని మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,కాటారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేము నూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య నాయకులు ఐరినేని నవీన్ రావు, ఓన్న వం శవర్ధన్ రావు, చల్లా జక్కిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, కొట్టే శ్రీహరి, కడారి విక్రమ్, తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అజీజ్. ఎం డి చోటే మియా, దాదామియా ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి



**మొదటి పేజీ తరువాయి...**వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. అధిక వేగంతో వాహనాలను నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు - ఫైన్ విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు తీసు కోవాలన్నారు.రోడ్డు పక్కన అక్రమంగా పార్క్ చేసిన ట్రక్కులు, లారీలు, ఇతర వాహనాలను తొలగించాలన్నారు. రాత్రివేళ ప్రమాదాల నివారణ కోసం స్ట్రీట్ లైటింగ్ సదుపాయాలను మెరుగు పరచాలన్నారు. డ్రైవర్లు, ప్రయాణీ కులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరిం చడం వంటి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, సిఐలు వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, ఎస్ఐలు సదాకర్ ,నరేష్ మల్లేషం, ఎన్హెచ్ ఏఈ లక్ష్మణ్, ఏఎంవీఐ ప్రమీల పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ,కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం





**మొదటి పేజీ తరువాయి...**ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుంద న్నారు.బుగ్గారం మండలంలోని ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.ఈ యొక్క సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన వారిని డీఎస్పీ అభినందించారు. అనంతరం మసీద్ కమిటీ సభ్యులచే ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సి.ఐ రాం నరసింహారెడ్డి మరియు ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి, మసీద్ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సందడిగా అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి...** అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు.నేడు అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ వారి విద్యావిదానాలు చాలా మార్గదర్శకమని మరియు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తు విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ గత 35 సం?లుగా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తు తలమానికంగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులందరు ఉత్తమం ఉత్తమంగా స్థిరపడేలా అత్యుత్తమ శిక్షణనందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పరీక్ష అయిన గేట్-2025లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల మరియు కళాశాలలో విద్యనభ్యసించిన యస్.హర్షిత్ రెడ్డి. ఆన్ఇండియా 60 ర్యాంకు సాధించిడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ గ్రూప్ 1, 2 & 3 ఫలితాల్లో సైతం చాలా మంది అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మా విద్య విదానానికి నిదర్శనమని తెలుపుతూ భవిష్యత్తులో సైతం అల్ఫోర్స్ అగ్రగామిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు.వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో మరియు ప్రతిభపాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గువ్వాగోరింక, మనసా తెలుసా, బుల్లెట్టుబండి, ఐఆమ్ పర్ఫెక్ట్ - మిస్టర్ పర్ఫెక్ట్, సాహెూ సాహెూ పలు నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంప్రదాయరీతిలో ఉగ్రనారసింహ పుష్పయాగం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శుక్ర వారం రాత్రి కోరిన కోర్కెలు తీర్చే దైవ మైన ఉగ్ర నారసింహుని పుష్ప యాగాన్ని ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, భక్తజన కోరికల సాఫల్యార్థం నిర్వహించిన పుష్పయాగం దేవస్థాన పౌరోహితులు పురుషోత్త మాచార్య, వేదవిదులు రమేశ శర్మల ఆచార్యత్వంలో అర్చకులు వంశీ, అరుణ్, నరసింహమూర్తి తదితరులు జరిపించారు. ఆలయ మంటపంలో పంచాబ్జమును చిత్రించి, పుష్ప పీఠాసీనుల జేసి, నలువైపులా ద్వార కుంభాల నుంచి వాసుదేవ పుణ్యాహ వాచనం, షోడశాక్షరీ మంత్ర పఠనం గావించి, చరుర్వేదాలతో, సంగీతాది కళలతో ఉగ్రనా రసింహుని సేవించగా భక్తిశ్రద్ధలతో కొలిచారు.

**వేంకటేశ్వర ఏకాంతోత్సవ వేడుకలు**

శుక్ర వారం రాత్రి దేవస్థానంలో నిర్వహించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఏకాంతోత్సవ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. వేంకటేశ్వర బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా దేవస్థానం లోని ప్రధానాలయమైన వేంకటేశ్వరుని దేవాలయంలో, సనాతన సాంప్రదాయ



ఆచారం క్రమంలో రాత్రి 9.00 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి దాటే వరకు కొనసాగిన ఏకాంతోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ముందుగా ఏడు కొండల పెన్నిధి మూల విరాట్టును సర్వాంగ సుందరంగా, బిలోలికి చెందిన భక్తులు శంకర్ అరుగులవార్ సహకారంతో, దాతృత్వంతో, అర్చకులు నేరేళ్ళ శ్రీనివా సాచార్య, మోహనాచార్య,విజయ్,కిరణ్ లు ప్రత్యేకంగా మున్నెన్నడూ లేని విధం గా,పుష్పాలంకృతులగావించి, విశేష ఉత్సవాలంకారాలతో తీర్చి దిద్దారు.

**భారీ వర్షం కారణంగా ఈ సారి ఆలయంలోనే సేవలను ఉంచి బయట ప్రదక్షిణలు చేసి...**

వేద, శాస్త్ర, పురాణ, సంగీత, నృత్య, వాద్య, మౌనాది సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు.ప్రదక్షిణ లు చేశారు.దేవస్థాన యాజ్ఞికులు పురుషోత్తమాచార్య,ఆస్థాన వేదపండి తులు బొజ్జా రమేశశర్మ,ఆలయ అర్చ కులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, విజయ్, మోహన్, కిరణ్, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మండలి మార్గదర్శ కత్వంలో, పాంచరాత్ర ఆగమ విధిన వైష్ణవ వేదోక్త సాంప్రదాయ కార్య క్రమాలు జరిపారు.అనంతరం వేంకటేశ్వర మందిర మందు ఏర్పాటు చేసిన ఏకాంత స్థలంలో ఊయలలో అలమేలు మంగా పద్మావతీ దేవి సహిత స్వామిని పవళింపు జేసి, సంగీతజ్ఞుల పాటల మధ్య, భక్తజన సమక్షంలో ఏకాంత వేడుకలను నిర్వహించారు. కైమోడ్పులిడిన అశేష భక్తులు కన్ను లారా అపురూప సన్నివేశాన్ని గాంచి అలౌకికానంద భరితులై తరించారు. వేడుకలలో భాగస్వాములైన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం పక్షాన వేదపండిత సత్కారం చేశారు.



# భూ నిర్వాసితులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

**-అదనపు కలెక్టర్ వేణు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21 :** భూనిర్వాసితులకు తగిన సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు.సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని విస్తరణలో భాగంగా లద్నాపూర్ గ్రామంలో జరిపిన భూసేకరణకు సంబంధించి ఆ గ్రామ భూనిర్వాసి తులకు రత్నాపూర్,పన్నూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో సుమారు 2 కోట్ల 66 లక్షల రూపా యల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం, రెండు అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, కమ్యూనిటీ హాల్, రామాలయం, రెండు వినాయక మండపాలకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ దాసరి వేణు ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు.అనంతరం పునరావాస కేంద్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూనిర్వాసితుల పునరావాస కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.వారికి ఏర్పాటు చేయాల్సిన ఇతర సౌకర్యాలు కల్పించడానికి తగు చర్యలు తీసుకో వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, మంథని ఆర్డిఓ, ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్ కె.సురేష్, రామగిరి మండల తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజా రాణి, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాపతి బి.సుదర్శనం, ఇంచార్జ్ సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ నిర్ణయం చారిత్రాత్మకం...

**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్ శుభ పరిణామం**
**-ఎస్సీ వర్గీకరణ ఆమోదం గొప్ప విషయం**
**-యువ వికాసం ద్వారా యువతకు చేయూత**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, మార్చ్,21 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం ఎస్సీ వర్గీకరణకు అంగీకారం తెలపడం యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూత నందించడం వంటి ప్రతిష్టాత్మక నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి నంది చౌక్ కార్గిల్ కొత్త బస్టాండ్ మీదుగా డైమండ్ హెూటల్ వరకు అక్కడ నుండి మళ్లీ తిరిగి కొత్త బస్టాండ్ ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రాలు చేయలేని సాహసోపేత నిర్ణయాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల ముందుకు వెళుతుందన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా అసెంబ్లీలో బీసీ బిల్లు 42 శాతం ఆమోదం పొందడం శుభపరిణామమని దీని ద్వారా బీసీలకు ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు పెరుగుతాయన్నారు అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడం గొప్ప విషయమన్నారు ఎన్నో ఏళ్లుగా బీసీలు ఎదురు చూస్తున్న రిజర్వేషన్లు బిసి డిక్లరేషన్ ద్వారా బీసీలకల నెరవేరబోతుందన్నారు బీసీ రిజర్వేషన్లు పెరగడం వల్ల రాబోయే రోజుల్లో అధిక శాతం బీసీలకు అవకాశాలు ఉంటాయన్నారు కావున ఇట్టి సదవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేసే ప్రభుత్వం కాబట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు అలాగే యువ వికాసం పథకం ద్వారా యువతకు చేయూతనందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు ముఖ్యంగా నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ ఉండదని కావున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు సుమారు నెలకు 5 వేల రూపాయల వరకు ఆర్థిక ఇబ్బందులు తొలగించడం జరిగిందన్నారు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు చాలావరకు పుణ్యక్షేత్రాల దర్శనాలు చేసుకోవడం జరుగుతుందన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తెలియజేస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలనీ కోరారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ సమస్య ఉన్న మీడియేటర్ వ్యవస్థ లేకుండా స్వయంగా తనకు సమాచారం అందిస్తే ఆ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ అహ్మద్ అబ్దుల్ ఖయ్యాం, నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ, రంజిత్, మచ్చ కవిత రిజ్వాన్, శంకర్ గౌడ్ నాయకులు అన్నం అనిల్, ఆడెపు మధు, ప్రభాకర్, బలిజ రాజారెడ్డి భూమారెడ్డి ,లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ రాంచంద్ రావు సోగ్రాభి ,రమేష్, దివాకర్,లక్ష్మణ్, అరుణ్, వెంకటస్వామి బద్ది మురళి , విజయ్ అయిండ్ల గణేష్ ఏనుగు రాకేష్ ముల్కప్రసాద్, వసీద్, అయూబ్, ముజబిత్, జగన్నాథ్, లక్ష్మణ్, వాసం అజయ్, నరేష్,కృష్ణారెడ్డి, లచ్చయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నర్సయ్య, దండిక కిషోర్, వోలేపు రాజేష్, విజయ్, అశోక్, శ్రీకాంత్, పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 21 :** ప్రకృతి వైపరీత్యాల వలన భారీ వర్షాలు , ఈదురు గాలులు సంభవించినపుడు అతి తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేపట్టడానికి హైపర్ అనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ సమర్థవంతంగా హైపర్ ను నిర్వర్తించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి భాధ్యతతో హెడ్ క్వార్టర్ లో ఉండి అవసరమైన మెటీరియల్, సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం సమాచారాన్ని తీసుకొని అట్టి సమాచారాన్ని సరిగ్గా చేరవేయడం, మెటీరియల్, సిబ్బందిని సమీకరించి ప్రణాళిక చేయడం తదనంతరం అమలు చేయడం, విద్యుత్ సరఫరాను పున్నరుద్ధరించడం, ఈ హైపర్ కార్యాచరణ ప్రణాళిక భారీ వర్షాలు, ఈదురు గాలులు సంభవించినపుడు చాల బాగా ఉపయోగపడుతుందని, విద్యుత్ పున్నరుద్ధరణ వేగవంతం అవుతుందని వివరించారు. వినియోగదారులకు అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా అందించడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కార్యాచరణను మెరుగు పరుచుకుంటూ గణనీయమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళు_న్నామని స్పష్టం చేశారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 21 :** ఈ నెల 23 కరీంనగర్ లో జరిగే కేటీఆర్ సభను విజయ వంతం చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23 ఆదివారం కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు కరీంనగర్ లోని సత్యలక్ష్మి గార్డెన్స్ లో జరగబోయే సమావేశానికి జగిత్యాల జిల్లా నుంచి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి రావాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేసి గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. కెసిఆర్ పాలనలో సబ్బండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగించారని, నేడు కాంగ్రెస్ పాలనలో కరువు సీమ గా మారి రైతులు నీళ్ల కోసం అలమటి స్తున్న తీసుకువచ్చారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎదురు చూస్తున్నారనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

**- ఇబ్రహింపట్నం మండలమాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (21) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి, సంక్షేమాన్ని అకాంక్షిస్తూ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని ఇబ్రహింపట్నం మండలకాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మాజీఎంపిపి నేరెళ్ళ దేవేంధర్ శుక్రవారం అన్నారు. ఈసందర్భంగా అయాన తిమ్మపుర్ గ్రామంలో మాట్లాడుతూఅసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై చిన్నారెడ్డి స్పందిస్తూ తెలంగాణా రాష్ట్రంలో గడ్డు ఆర్థిక పరిస్థితులు వున్నప్పటికీ, వాటిని అధికమించే విధంగా రుపాయలు 3,04,965 కోట్ల ప్రణాళికతో బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు.బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు,నిరుద్యోగులకు, యస్ సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు లబ్ది చేకూరేలా ప్రవేశపెట్టారని, వ్యవసాయ రంగానికి,రైతు భరోసాకు, నీటిపారుదల శాఖలకు పెద్దపీట వేసి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధిని తెలిపిందని దేవేంధర్ పెర్కోన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులను ఫీజు చెల్లించేల చూడండి

**-జగిత్యాల జిల్లా డిఆర్డిప రఘువరన్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (21) :** ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క దరఖాస్తు దారున్ని కలిసి ఫీజు చెల్లించేలా చూడాలని జగిత్యాల జిల్లా డిఆర్ డి ఏ రఘువరన్ అధికారులను సూచించారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 110 మంది ఎల్ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆరుగురు మాత్రమే ఫీజు కట్టారని అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అవగాహన కల్పించి ఫీజు చెల్లించేల చూడాలన్నారు.ఇంటి పన్ను వసూలు ఎందుకు వెనుక పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి ఇంటిపను కోసం టింలను ఎర్పాటు చేసుకుని ఇంటికీ వెళ్లి ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి పరిహారం అందేలా కృషి

**-రెబ్బటి రాజశేఖర్ యాదవ్**




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 21 :** మండలం వెంపేట్ గ్రామానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ కు చెందిన 22 గొర్లు ప్ర మాద వశాత్తు కుక్కల దాడిలో మ రణించడం దురదృష్టకరమనీ మర ణించిన గొర్లకు సుమారు రెండు ల క్షల నుండి మూడు లక్షల మేరకు నష్టం జరిగిందని మరణించిన గొర్ల కు ప్రభుత్వ అధికారులతో మాట్లా డి నష్టపరిహారం అందేలా తమ వంతు కృషి చేస్తామని అన్నారు. యాదవులకు ఏ ఆపద వచ్చిన వం ద సంవత్సరాల చరిత్ర కలిగిన అ ఖిల భారత యాదవ్ మహాసభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉం డాలని చెప్పడం జరిగింది.ఈకార్య క్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్, జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్య క్షులు రెబ్బస్ మధు యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కలియుగ దైవానికి ప్రత్యేక పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి దేవస్థానంలోని ప్రధానాలయమైన శ్రీవేంకటేశ్వర ఆలయంలో శుక్ర వారం స్వామి వారి ఏకాంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.క్షీరోద సంభవాం...పాలసముద్రంలో జన్మించిన లక్ష్మీదేవి ప్రీతిపాత్రుడై క్షీరాబ్ధిపై శయనించిన వైకుంఠ వాసునికి లక్ష్మీదేవి జన్మస్థానమైన క్షీరమంటే అత్యంత ఇష్టము. అందుకే మహావిష్ణువు క్షీరాభిషేకానికి సంతుష్టుడై, సకల కోర్కెలు నెర వేరుస్తాడని ప్రతీతి. “కృతేతునార సింహాత్ త్రేతాయం రఘునందన.., ద్వాపరే వాసుదేవశ్చ కలౌ వేంకట నాయకః”కృతయుగంలో శ్రీనృసింహునిగా, త్రేతా యుగంలో శ్రీరామునిగా, ద్వాపర యుగంలో శ్రీకృష్ణునిగా, కలి యుగంలో శ్రీవేంకట నాయ కునిగా అవతరించాడు శ్రీమహా విష్ణువు. శ్రీయాధ్య స్థిత వక్షసం... లక్ష్మీదేవి నివాస స్థానమైన వక్షము గల శ్రీవేంకటేశ్వరునికి, క్షీరాభిషేకం సర్వ శ్రేష్టం అలాగే స్వామి వారికి ప్రీతి పాత్రము. తనకిష్టమైన దానిని సమర్పించే వారికి ఇష్టమైనవి ఇచ్చే వరదుడు అయిన శ్రీవేంకటేశ్వరుని ఏకాంతోత్సవ సందర్భంగా నిర్వహించే క్షీరాభిషేకం విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది. శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన అనుబంధ వేంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాల అంతర్భా గంగా శుక్ర వారం నిర్వహించిన స్వామి ఏకాంతోత్సవ సందర్భంగా మును ముందుగా



దేవాలయాన్ని, అర్చకులు సకల పాప పరిహారార్థం సంప్రోక్ష కార్యక్రమాలు లక్ష్మీ హవనాది పూజలొనరించారు.ఉప ప్రధానార్చకులు శ్రీనివాసాచార్య, కిరణ్, మోహనా చార్య అర్చకులు, భక్తజన సమక్షంలో వేంకటేశ్వరుని మూల విరాట్టును ముందుగా పాలతో అభిషేకించి, సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అర్చనలు గావించారు. అనంతరం ఏక, త్రయ, పంచమ, సప్త, సర్ప, నక్షత్ర, వృక్ష,కుంభాది హారతులు, మంత్రపుష్ప, అవధారయ,ఆశీర్వచనాది కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు ప్రత్యేక పూజాదికాలలో భాగస్వాములైనారు. దేవస్థానం ఈఓ శ్రీని వాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల మండలి, సిబ్బంది సౌకర్యాలను పర్యవేక్షించగా,భక్తులు పాల్గొన్నారు.

**క్షేత్రంలో అంబరాన్ని స్పృశించిన భక్తి పారవశ్యం**

పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం శుక్ర వారం భక్తి పారశ్యంతో పొంగి పోయింది. క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన కోరిన కోర్కెలు తీర్చే వరదుడైన శ్రీవేంకటేశ్వరుని ఏకాంతోత్సవ వేడుకలలో పాల్గొన్న, దీక్షలు స్వీకరించిన హన్మాన్ భక్తుల రాకతో క్షేత్రం భక్త, యాత్రిక జనంతో నిండి పోయింది. సుదూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ సాంప్ర దాయాచరణలో భాగంగా విచ్చేసిన భక్త, యాత్రికజనం భగవన్నామ స్మరణలతో, జయ జయ ధ్వానాలతో క్షేత్రం ప్రతిధ్వ నించింది. వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజాదికాలలో అధిక సంఖ్యాకులైన భక్తులు పాల్గొన్నారు. ముఖ్యంగా అర్ధ మండల దీక్షాపరులైన హన్మాన్ భక్తుల భక్తి పారవశ్యం ఆవధులు దాటి అలౌకిక ఆనందాన్ని ఆస్వా దింప జేసింది. ఉదయాత్పూర్వం నుండే దూర ప్రాంతాలనుండి ప్రయివేటు వాహనాలు, బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, ప్రధానాలయాల ముందు బారులు తీరి వేచి ఉండి దైవ దర్శనాలు చేసు కున్నారు. విశేషించి దేవస్థానంలోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు మాల ధారణం, మంత్రోపదేశం పొందారు.

**ఆంజనేయ సన్నిధిలోభక్తజనం**

దీక్షాపరులైన భక్తులతో ఆంజనేయ ఆలయం కిటకిటలాడింది. ఇటీవలి కాలంలో ధర్మపురి క్షేత్రస్థ దేవస్థానం లో సాంప్రదాయ రీతిలో హన్మాన్ దీక్షలను స్వీకరిస్తున్న నేపథ్యంలో, చైత్ర పౌర్ణమి హన్మాన్ జయంతిని పురస్క రించుకుని, 21రోజుల పాటు ఆచరించే దీక్షలలో భాగంగా, శుక్ర వారం పెద్ద సంఖ్యలో ప్రత్యేక హన్మాన్ అర్ధ మండల దీక్షలను స్వీకరించేందుకై అరుదెంచి, పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలను ఆచరించి, పునీతులై, శ్రీలక్ష్మీ నరసింహ దేవ స్థానాంతర్గత ప్రసన్నాంజనేయ ఆలయం ముందు దైవదర్శనార్థం బారులుతీరి వేచి ఉన్నారు. దేవ స్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, చైర్మన్ రవీందర్, ధర్మ కర్తలు, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ, ఆలయ అర్చకులు వొద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో అంజనీ తనయునికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యవిధి పూజలు, అర్చనలు నిర్వహించారు.

# సైట్ స్లోనా....? పెద్దసారు లేకనా?

**-కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నత్తనడక**

**-తాహసిల్ కార్యాలయంలో తప్పని నిరీక్షణ**

**-సర్వర్ పని చేయడం లేదంటున్న ఇంచార్జ్**

**-కనీస సౌకర్యాలు లేక ఆరుబయట నిరీక్షణ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (21) :** లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలు సంబంధిత ఉన్నత అధికారులు అందుబాటులో లేక బాధ్యతలు నిర్వహిస్తున్న ఇన్చార్జిలు చేయవలసిన పనులను నత్తనడకన కోనసాగించటంతో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన సదర వ్యక్తులకు కనీస వసతులు లేక గంటల తరబడి ఆరుబయట నిరీక్షించితమకు కావలసిన రిజర్వేషన్ పనులు చేసుకుంటున్నారు.



పలుచోట్ల గంటవ్యవదిలో అయిపోతున్న రిజిస్ట్రేషన్లు మండల రెవెన్యూ కార్యలయం లో నత్త నడకన సాగడంపై తర్వాత విమర్శలు తరలించుతున్నాయి. వివరాల్లోకెళ్తే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని 17 గ్రామాలకు చెందిన వ్యవసాయ భూముల ఒకరోజు ముందుగానే స్టాట్ బుక్ చేసుకొని కొనుగోలు ,అమ్మకాలు తహసిల్ కార్యలయంలో రిజిస్ట్రేషన్లు తాహసిల్ కార్యాలయంలో అప్పటి ధరణి ద్వారా ప్రస్తుతం భూమాత ద్వారా చేస్తున్నారు.అయితే కార్యాలయంలో ప్రజల కోసం తాగునీరు, నిరీక్షించేందుకు కుర్చీలు,వాష్ రూములు లేక ఈమె కష్టపడుతున్నారు.రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించిన పనులు కావడం లేదని సదరు వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాజాగా శుక్రవారం ఉదయం 11 గంటలకు వచ్చిన రిజిస్ట్రేషన్ వచ్చిన వారి పనులు సాయంత్రం నాలుగు గంటలైనా కాకపోవడం గమనారం.సంబంధిత ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ ప్రసాద్ సెలవుపై ఉండడంతో ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్‌ను ఆలస్యంపై విచారణ త్వరగా గత రెండు రోజులుగా నెట్ పనిచేయడం లేదని ఆలస్యం అందుకే అవుతుందని తద్వారా ప్రజలకు ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు.

## కార్యాలయంలో వసతులు కల్పించాలి



తాహసిల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వచ్చే వారికి సరైన సౌకర్యాలు లేవు,ఎవరైనా మహిళ లు వస్తే కనీసం వాష్‌రుం ల సౌకర్యం, తాగునీరు కూడా అనడం లేదు.బయట కూర్చుని రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుంది.ఉన్నత అధికారులు స్పందించాలి.

**-గంట లింగారెడ్డి యామాపూర్ రైతు**

## 6 గంటలు వేచి ఉండి మరి రిజిస్ట్రేషన్ చేసుకున్న



గోదురు గ్రామంలో ఉన్ననా సొంత భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకుందా మని ఒక రోజు ముందుగా స్టార్ట్ బుక్ చేసుకుని ఇబ్రహీంపట్నం తాహసిల్ కార్యాలయానికి వచ్చా రిజిస్ట్రేషన్ ప్రక్రియ దాదాపు 6 గంటలు జరిగింది. తీవ్ర ఇబ్బంది కలిగింది.

**-బండి కొనిటి మల్లేష్ గోదుర్ రైతు**

## స్త్రీ నిధిలోన్స్ రికవరీని పరిశీలించిన డిఆర్డిఓ



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మార్చి (21) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో. శుక్రవారం మహిళా స్వశక్తి సంఘాలకు సంబంధించిన స్త్రీ నిధి లోన్స్ లో రికవరీ నిమిత్తము జరుగుతున్నా కార్యక్రమాన్ని జగిత్యాల డిఆర్డిఓ రఘువరన్ పరిశీలించారు. రికవరీ వివరాలు తెలుసుకుని సభ్యులతో మాట్లాడి వారికి పలు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకర్ మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యోదయం హై స్కూల్‌లో ముందస్తు రంజాన్ వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మార్చ్ 21 :** సూర్యదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు,టీచర్లకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు.పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ దొంతుల రాజకుమార్, డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ప్రిన్సిపల్ విజయ కుమారి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిఆర్‌నగర్ మదిన మజీద్‌లో ఘనంగా ఇస్తారు విందు



**చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, మార్చ్ 21 :** జగిత్యాల పట్టణ తారకరానగర్ మదీనా మజీద్ లో ఇస్తార్ విందు ఎంతో భక్తిశ్రద్ధల తో జరుపుకున్నారు. రంజాన్ ఒక పొద్దున భాగంగా నేటితో 20 రోజులు పూర్తికాగా ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండుగను చాలా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఇస్తార్ కార్యక్రమంలో ఇమ్రాన్ , సోను, ఇమ్రాన్, దుశాన్, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆదాయం రూ.66 లక్షలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 21 :** ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ 81 రోజుల హుండీని శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా హుండీలో రూ.66,02,628 నగదు, 59 గ్రాముల మిశ్రమ బంగారం, 8 కిలోల 400 గ్రాముల మిశ్రమ వెండి, 37 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ అధ్యక్షుడు జక్కు రవీందర్, ధర్మకర్తలు మహేందర్, వెంకటేష్,పోచయ్య, సాయికిరణ్, గణేష్, తిరుపతి, సౌజన్య, సుధాకర్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, సూపరిండెంట్ కిరణ్, సినియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-జువ్వాడి నర్సింగారావు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మార్చ్ 21 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగా రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోద ముద్ర వేసిన సందర్భంగా శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ నేతలు సంబరాలు నిర్వహించారు. విద్యా, ఉద్యోగ నియామకాల్లో, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర పడటం ఎస్సీ వర్గీకరణ ఆమోద ముద్ర పై పట్ల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు కృషి చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారని, తాము బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టామని అన్నారు. బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపితే దాన్ని ఉపసంహరించుకుని 42 శాతం పెంచేందుకు కొత్త ప్రతిపాదన పంపిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు తాము శాయశక్తులా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గం గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, మర్రి సహదేవ్, యామ రాజయ్య, పిప్పెర రాజేష్, ఎండీ రజాక్, పన్నాల మాధవ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, పల్లికొండ ప్రవీణ్, ఎండీ రైసొద్దిన్, వెల్ముల శ్రీనివాస్, వకీల్, జెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పోరేషన్ నిధుల మంజూరులో అర్హులకు నిరాశే

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 21 :** గత ప్రభుత్వం తప్పిద్ధం వల్ల రుణాల మంజూరు లేక అర్హులైన దళిత యువత నాలుగేళ్లుగా మోసపోయారని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. పేట భాస్కర్ ఆరోపించారు.దళిత యువతలో వృత్తి నైపుణ్యాలను గుర్తించి 2020-21 గాను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలలో అర్హత పొందిన యువతకు ప్రభుత్వం బ్యాంకులలో సబ్సిడీ రుణాలు మంజూరు చెక్ లు వేశారు తప్ప నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. శుక్రవారం



జగిత్యాల జిల్లా కేంద్రంలోని టిఎవైఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొంగర పవన్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి తో కలిసి పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన యువత రుణాలు మంజూరు అవుతాయని గంపెడు ఆశతో అప్పులు చేసి బ్యాంకులలో డిపాజిట్ లు చేశారని ఇప్పటికి వడ్డీలు కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జగిత్యాల జిల్లా లోనే దాదాపు నూట యాభై మంది అర్హులు వున్నరని ఇకనైనా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తారనే భరోసాలో వున్న యువతకు ప్రభుత్వం ఈమధ్యనే రాజీవ్ యువ వికాస్ పెరిట కొత్త పథకం ప్రారంభించడంతో ఇన్నాళ్లు గా నిధుల మంజూరు కై నిరీక్షించిన యువతలో నిరాశే మిగిలిందన్నారు.అర్హులై బ్యాంకులో డిపాజిట్ చేసిన లబ్దిదారు లకు రాజీవ్ యువ వికాస్ లోనైన మొదటి అవకాశం కల్పించాలని పేట భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేలా వ్యవరించి గత నాలుగేళ్లుగా రుణాలు మంజూరు చేయక దళిత యువతను మోసం చేసిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత యువతను అదుకోవాలని భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

# వన్ నేషన్ , వన్ ఎలక్షన్ : బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహారాజు

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 21 :** వన్ నేషన్ ,వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులు తగ్గుతా యని బిజెపి అన్నారు.వన్ నేషన్ , వన్ ఎలక్షన్వర్క్ షాప్ వీణవంక కార్యక్రమం శుక్రవారం వీణవంక బిజెపి మండల అధ్యక్షుడు బత్తినీ నరేష్ గౌడ్ ప్రోగ్రాం కన్వీనర్, ముత్యాల రవీందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరి పాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగు తుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు




దేశంలోని అన్ని రాష్ట్రాల కు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతోఈ విధానం మారిపోయింది అన్నారు.1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదన ను తెరపైకి తెచ్చిందని,1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతి పాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిని ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు ,విద్యావేత్తలు,నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు.దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగ సవరణకమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదిం చిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగు తాయని అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చాలనే యోచన ఉంద న్నారు.కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తు, పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలి ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,పెద్ది మల్లారెడ్డి ,ఎంగంటి శ్రీనివాస్ ప్రోగ్రాం ,కో కన్వీనర్ సిహెచ్ కొండల్ రెడ్డి,దాట్ల వీరస్వామి ,మారం తిరుపతిరెడ్డి,పార్లపల్లి ,స్వామి ,నాన, అజయ్, పోతారవేణి శ్రీనివాస్,హరీష్, అప్పని కొమురయ్య ,ముష్కుల రాజి రెడ్డి , రాజు కుమార్ ,ఉడుత కుమార్ ముత్యాల సతీష్ రమణారెడ్డి, వరి కోల్ రాజు,కొండల్ ,కొమ్మిడిశ్రీనివాస్ రెడ్డి,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్‌కు నిధులు కేటాయించాలి



**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 21 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ కు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత పాలకులు నిరుపేద ఆర్యవైశ్యులను పట్టించుకోలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా కార్పొరేషన్ చైర్మన్ గా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కాల్వ సుజాతక్కను చైర్మన్ గా నియమించడం అత్యంత అభినందనీయమని పేర్కొన్నారు. యావత్ తెలంగాణ రాష్ట్ర నిరుపేద ఆర్యవైశ్యులంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్ కు రుణపడి ఉంటామన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆదుకోవాలని, రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుపేద ఆర్యవైశ్య యువకులకు ప్రాధాన్యత కల్పించి, రుణ సాయం అందించాలని కోరారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 21 :** జగిత్యాల సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక శనివారం ఏర్పాటు చేస్తున్నట్లు ఏడీఈ జవహర్ లాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు జగిత్యాల టౌన్ 1, 2, 3 చల్ గల్ ,పొలాస సెక్షన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ వేదికలో హాజరై పరిష్కరించుకోగలరని ఆయన పేర్కొన్నారు.

## బాలసదన్‌కు కూలర్ల అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 21 :** లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఆధ్వర్యంలో బాల సదన్ కు శుక్రవారం కూలర్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కే. ప్రసాద్ మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి ఈ తరహా సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ కే. చంద్ర మోహన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి. సతీష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ విజయ కృష్ణ, అనూరాధ, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ బి. నరేష్, డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ హరీష్ పాల్గొన్నారు.

## వంజరి టుడే డైరీ ఆవిష్కరణ



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 21 :** వంజరి కుల సామజిక సమాచార పత్రిక ఎడిటర్ కాలేరు రూప సురేష్ రూపొందించిన నూతన సంవత్సర వంజరి టుడే - 2025 డైరీని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరె శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణానగర్ లోగల రావుజి వంజరి సంక్షేమ సంఘ భవనంలో వంజరి సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వంజరి సంఘం మాజీ జాయింట్ సెక్రెటరీ అమందు లింగం, మాజీ రాష్ట్ర డైరెక్టర్లు ముల్లె లింబాద్రి , సాల్వేర్ రాజేశం , తుదిగేని రాములు , జానపద గాయకులు భానుక మహేష్,పాత్రికేయులు ఆముద లింగారెడ్డి, వంజరి సంఘం సభ్యులు కొండేరు గంగాధర్, కొండేరి రాజేందర్ , కొండ గంగారం, పట్టణ వంజరి సంఘం మాజీ కార్యదర్శి పాపనక శ్రీనివాస్, పాపనక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల ప్రతిభ

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 21 :** శాతవాహన యూనివర్సిటీ ఇటీవలే విడుదల చేసిన 1,3 మరియు 5 వ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించి తమ సత్తా చాటారు. బిఎస్సి విభాగంలో బత్తుల శరోన్ 9.16,ఎర్ర ఐశ్వర్య 9.05 ,బోదాసు పవిత్ర 9.02, బి.కాం విభాగంలో హుస్నా మహవీన్ 9.14, పూదరి పల్లవి 9.04 లతో పాటు అనేకమంది విద్యార్థులు డిస్టింక్షన్ పొందారు.ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ,డైరెక్టర్ పల్లెర్ల నరేష్ ,ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్ మరియు



అధ్యాపక బృందం సిబ్బంది అభినందించారు.

**డిగ్రీ ఫలితాల్లో ఎస్ ఎస్ వి ప్రభంజనం..**

శాతవాహన యూనివర్సిటీ ప్రక టించిన డిగ్రీ ఫలితాలలో ఎస్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. బీఎస్సీ మ్యాథమెటిక్స్ స్టాటస్టిక్స్ డాటా సైన్స్ విభాగంలో ముద్దం అఖిల 9.58 జిపిఏతో శాతవాహన యూనివర్సిటీ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. లైఫ్ సైన్స్ విభాగంలో పురెల్ల సాత్విక 9.33తో యూనివర్సిటీ రెండవ స్థానం దాసరి రమణి 9.24 జిపిఏతో యూనివర్సిటీ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు బి బి ఏ విభాగం నుండి ఒడ్నాల వర్షా 9.07 జిపిఏతో యూనివర్సిటీ ఐదవ స్థానం బీకాం విభాగం నుండి సుంకే వైష్ణవి 9.06తో యూనివర్సిటీ రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచారు ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాదగిరి రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి, కస్తూరి మల్లికార్జున్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమర్జింగ్ టెక్నాలజీస్‌ను వ్యవసాయానికి అనుసంధానిస్తాం

**-సాగును లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నాం**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21 :**

ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను వ్యవసాయానికి అను సంధానించి సాగును మరింత లాభ సాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో జర్మనీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఫెడరల్ మినిస్ట్రీ ఏషియా హెడ్ రెబెకా రిడ్డర్ ఆధ్వర్యం లో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్



బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ తో అన్ని రంగాల పరిశ్రమలను అనుసంధా నించేందుకు ప్రభుత్వం తరపున తీసు కుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి వారికి వివరించారు. రాష్ట్రంలో సుమారు 55 శాతం నుంచి 60 శాతం మంది ప్రజలు వ్యవసాయం, వ్యవ సాయాధారిత పరిశ్రమల పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. సాగులో రైతన్నలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు టెక్నాలజీ పరిష్కారం చూపించగల దన్నారు. ఆ దిశగా రైతన్నలకు మేలు జరిగేలా మరిన్ని నూతన ఆవిష్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాల్లో మాదిరిగానే మన దగ్గర కూడా మానవ ప్రమేయం లేకుండా “అగ్రి రోబో”లే వ్యవసాయం చేసే రోజులు త్వరలో వస్తాయన్నారు. వీటి తయారీకి ఇప్పటికే పరిశోధనలు మొదలయ్యాయని వివరించారు.సాగు వ్యయం తగ్గేలా, రైతన్నలకు మేలు చేసే కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులను అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగంపై జర్మనీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో బృంద సభ్యులు డా.సెబాస్టిన్ బోస్, మార్టిన్, స్వెన్, డా.రఘు చాలిగంటి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.జానయ్య, రీసెర్చ్ డైరెక్టర్ డా.బలరాం, ఇంటర్నే షనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా.రాములు, డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా.బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21 :** జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం జె ఎన్ టీ యూ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని రామగిరి మండలం సేటనరీ కాలనీలో శు క్రవారం నిర్వహించబడింది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం ఎర్రన్న మరియు జిఎం సింగరేణి రెస్క్యూ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి యువ ఉత్సవ్ వేడుకలు చేసుకుంటున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పోటీలు కూడా శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, ఈ పోటీలలో పాల్గొంటున్న యువతీ యువకులకు అభినందనలు తెలియజేశారు. ప్రపంచంలోనే భారత దేశము భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అని అన్నారు, ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశమని యువత




తలుచుకుంటే ఏదైనా సాధ్యపడుతుందని అన్నారు. నేటి యువకులు మంచి విద్యతోపాటు ఆరోగ్యానికి ఉపయోగపడే క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు సంగీతము యోగా లాంటి అంశాలలో కూడా పాల్గొనాలని అన్నారు.నేటి యువత క్రమశిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడితే అనుకున్నది సాధించి వారి కుటుంబానికి దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారవుతారని అన్నారు.ఈ యువ ఉత్సవ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఎంపీడీవో శైలజ వివిధ పోటీలలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ అభ్యర్థులకు సర్టిఫికెట్స్ మెమొంటోస్ మరియు నగదు బహుమతులను అందజేసినారు.యువత ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర పెద్దపల్లి జిల్లా యువజన అధికారి ఏం వెంకట్ రాంబాబు జిల్లా యువజన ఉత్సవాల గురించి వివరించడం జరిగింది.అదే మాదిరిగా నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాలను వివరించినారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 21 మంది వివిధ పోటీలకు సంబంధించిన జడ్జీలు, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్ ఎస్ ఎస్ క్యాడేట్స్, ఎన్ వై కే వాలంటీర్స్, 300 మంది విద్యార్థినీ విద్యార్థులు యువతి యువకులు పాల్గొనడం జరిగింది.

## రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తుల వెల్లువ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 21 :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి, ఎస్ టి, బి సి యువత ఉపాధికోసం ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకానికి ధరఖాస్తుల వెల్లువ కొనసాగుతుంది. యువ త దరఖాస్తులు చేసుకోవడానికి మీసేవకేంద్రాల్లోబారులుతీరుతు న్నారు.దరఖాస్తు చేసుకోవడాని కి కులం, ఆదాయం,నివాసం, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఫోటో అవసరం ఉండడంతో వాటిని సమకూర్చుకునేందుకు కార్యాల యాలు, ఆన్లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. గత కొంత కాలంగా కార్పొరేషన్ సబ్సిడీ ఋణాలను ప్రభుత్వాలు అందించక పోవడంతో ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన ఈఉపాధి పథకాన్ని సద్వినియోగంచేసుకో వడానికి యువత పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోనున్నారు. ధరఖాస్తులకు చివరి తేది ఏప్రిల్ 5 కావడంతో దరఖాస్తుకు అవస రమయ్యే సర్టిఫికెట్లకోసం యువ త ముమ్మర ప్రయత్నంచేస్తుంది. దరఖాస్తుల అనంతరం అర్హులై న వారికి ఉపాధి ఋణాలు అందించేందుకు జూన్ లో లబ్ధి దారుల ఎంపిక పూర్తిచేయను న్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఎల్లారెడ్డిపేట మండలంలో పడుతున్న వర్షం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 21 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, బోప్పాపూర్, పదిర గ్రామాలలో పాటు పరిసర గ్రామాలలో వర్షం తో పాటు వడగళ్ళ వర్షం కురిసింది, దీంతో పలుచోట్ల వరి పంటకు నష్టం వాటిల్లిందని తెలిసి తెలిసింది రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన కూరగాయలకు సంతకు వచ్చిపోయే ప్రజలకు చిరు వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు.వాతావరణశాఖ తెలిపిన సమాచారం ప్రకారం మూడు రోజుల పాటు ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడనున్నట్లు సమాచారం. వర్షాల మూలంగా ఉష్ణోగ్రతలు కొంత తగ్గే అవకాశం వుంది. ఉరుములు మెరుపుల తో వర్షం పడుతున్న సమయంలో ప్రజలు బయట తిరురాదని,చెట్ల క్రింద నిలబడవద్దని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## ప్రవీణ్ రెడ్డికి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 21 :** జిల్లా ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన పాతూరి ప్రవీణ్ రెడ్డి దంపతులకు శు క్రవారం గొల్లపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొందిన హై స్కూల్ విద్యార్థిని



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 21 :** పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా సేవా కేంద్రంలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో "ఇచ్చుట క్షమించుటయే నిజమైన మానవత్వం"అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామ హై స్కూల్ లోనీ పదవ తరగతి విద్యార్థిని అరుపుల మధుశాలిని రాజన్న సిరిసిల్ల జిల్లా స్థా యిలో ప్రథమ బహుమతి పొందింది. ఈ సందర్భంగా మండలంలోని రాజన్న పేటలో ప్రారంభించిన శ్రీ సత్యసాయి సేవా మందిరం లో పుట్టపర్తిశ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్టుకు చెందిన మేనేజింగ్ ట్రస్టీ ఆర్ .జె. రత్నాకర్ విద్యార్థినికి సర్టిఫికెట్, మేమెంటో,సత్య సాయి బాబా ఫోటో, చిన్న కథ పుస్తకం ప్రథమ భాగం అందించి సన్మానం చేసి అభినందించారు. రాజన్నపేటలో శ్రీ సత్య సాయి సేవా మందిరం ప్రారంభం కావడం, అదే రాజన్నపేట గ్రామానికి చెందిన అమ్మాయి జిల్లా స్థాయిలో నిర్వహించిన సత్య సాయి ప్రబోధనల పై ప్రథమ బహుమతి పొందడం ,పుట్టపర్తి కి చెందిన సెంట్రల్ ట్రస్టీ రత్నాకర్ చే సన్మానం పొందడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి విద్యార్థినిని అభినందించారు. తమ పాఠశాల కు చెందిన విద్యార్థిని ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మధుశాలినిని అభినందించారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు సంఘం

**-జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు సంఘం**



**చురకలు విలేఖరి, సిరిసిల్ల, మార్చి, 21:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి మహేష్ గీత సాహెబ్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెంజు అధ్యక్షులు యిరుకుల ప్రవీణ్ ఆధ్వర్యంలో శు క్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ జి సాహెబ్ కు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులకు పోలీసులకు అవినాభావ సంబంధం ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల పలు సమస్యల తో పాటు వివిధ అంశాల ను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల్ల గట్టుతోపాటు వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ రెడ్డికి రెడ్డి సంఘం
## ఆధ్వర్యంలో ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 21 :** జిల్లా ఆర్ ఎంపి అసోసియేషన్ అధ్యక్షు లుగా ఎన్నికైన పాతూరి ప్రవీణ్ రెడ్డి దంపతులకు శుక్రవారం గొల్లపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యం లో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిల్ల



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21.:** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ తన దైన శైలిలో సహాయం చేస్తు న్నారు. శుక్రవారం మంథని మండలంలోని గుంజప దుగు గ్రామానికి చెందిన అవిడపు రాజేశం వైద్య చికిత్సకు సంబం ధించి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం నిమిత్తం తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి బాధితునికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంత్రి ఆసుపత్రి సహాయకులు ఆ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించి ఆదుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు పైన ప్రశంసల వర్షం కురిపించారు.

## మగ్గం వర్క్ రిప్రేస్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను
## సందర్శించిన నాబార్డు అధికారులు



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 21 :** ఎల్లారెడ్డిపెట్ మండలం ఐకెపి కార్యాలయంలో నాబార్డు స్పందన సేవ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి మగ్గం వర్క్ రిప్రేస్మెంట్ ట్రైనింగ్ లో రెండో రోజులో భాగంగా హైదరాబాద్ నాబార్డ్ ఆర్వో ఆఫీస్ నుండి ఏ జీ ఎం శ్రీకాంత్ కరీంనగర్ డి డి యం లు జయప్రకాష్, దిలీప్ చంద్ర సార్ సెంటర్ ని సందర్శించారు.మహిళలు కుడుతున్న మగ్గం వర్క్ చూసి వారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. మగ్గం వర్క్ డిజైన్లను వారు ఎలా కుడుతున్నారు నెలకు ఎంత సంపాదిస్తున్నారు అనే విషయాన్ని గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. వారి వారి సెంటర్లను కూడా సందర్శించారు. అంతేకాకుండా బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న వారి జాబితాను చూసి ప్రతినెల ఎంత సంపాదిస్తున్నారు అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ ఉద్దేశము ట్రైనింగ్ తీసుకోవడం వల్ల వారు ఆర్థిక అభివృద్ధిని చూసి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ స్పందన సేవ సొసైటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పందన సేవ సొసైటీ సీఈవో శోభా రెడ్డి ఐకేపీ ఏ పి ఎం మల్లేశం సీసీలు ,శ్రీనిధి కోఆర్డినేటర్ , మగ్గం వర్క్ నేర్పించే టీచర్లు రేఖా, భవాని మహిళలు పాల్గొన్నారు

## మహిళల భద్రతకే షీ టీంలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21.** మహిళల భద్రతకే షీ టీంలో పనిచేస్తున్నాయని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, మంథని లోని అలోక్ హై స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక, సురేష్ మరియు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ వ్యాపారాలపై రౌండ్ టేబుల్ సమావేశం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21 :** ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పెద్దపల్లిలో అక్రమంగా వ్యాపారాలు చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునేలా కార్యాచరణ కోసం పెద్దపల్లి అమర్ చంద్ కళ్యాణ మండపంలో శు క్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బొంకూరి.సురేందర్ సన్ని అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ రంగాల కార్మికులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. పెద్దపల్లిలో వ్యాపారాలు నిర్వహించే ఇతర రాష్ట్రాల వారు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రతి వస్తువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకం చేయాలని తీర్మానించారు. ప్రతి కొనుగోలుపై తప్పకుండా జీఎస్టీ బిల్లును ఇవ్వాలన్నారు. ఎప్రిల్ 13న మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలు, కావేటి రాజ గోపాల్, మంద భాస్కర్ యాదవ్, గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లెపల్లి రవి, కొండ సుధాకర్, సయ్యద్, జమీల్, నరసింహ, బొడ్డుపల్లి రమేష్, సందీపం సుదర్శన్, తబ్రెజ్, తాళ్ళపెల్లి అంజయ్య, అరేపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, మాచర్ల రమేష్ , బొంకూరి హెవన్ కుమార్, కళ్ళేపల్లి విజయ్, కల్లెపల్లి సతీశ్, అలువాల రాజేందర్, వద్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థకు గురైన పదో తరగతి విద్యార్థి

### -చికిత్స చేసిన ప్రభుత్వ వైద్యాధికారి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21:** పదవ తరగతి విద్యార్థి పరీక్షా కేంద్రంలో అస్వస్థకు గురి కావడంతో చికిత్స ను డాక్టర్ ఉదయ్ కిరణ్ అందించారు.పదవ తరగతి పరీక్షకు హాజరైన బోడగుంట నందన్ వర్మ అస్వస్థతకు గురైన విద్యార్థికి తక్షణమే చికిత్సను అందించారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశా లలో పదవ తరగతి పరీక్షలు జరిగే కేంద్రంలో శుక్రవారం బోడకుంట నందన్ వర్మ అనే బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన విద్యార్థి వాంతింగ్ చేసుకొని అశ్వతతకు గురి కావడం జరిగిందని తెలుసుకున్న అంతర్గాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ కిరణ్ తక్షణమే అక్కడికి చేరుకొని ఆ విద్యార్థికి చికిత్స అందించి యథావిధిగా పరీక్ష రాయించడం జరిగింది.

# అంబేద్కర్ విగ్రహాలతొలగింపుపై ఎంపీ వంశీ కృష్ణకు ఫిర్యాదు

**-దళిత వ్యతిరేకులుగా మారుతున్న ప్రభుత్వ అధికారులు**
**-తొలగించవద్దంటూ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన ఎంపీ**
**-ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21:** దళిత బహుజన అనగారిన వర్గాలు,దేవుడిగా భావించే భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను కొంతమంది ప్రభుత్వాధికారులు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కూల్చివేస్తూ (తొలగిస్తూ) దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరోపించారు, ఈమెరకి పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ,కృష్ణకు ఫిర్యాదు చేశారు యాక్సిడెంట్లకు కేరాఫ్ గా మారిన, వంక పంపు వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహము, జిఎం ఆఫీస్ టర్నింగ్ వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహం, సింగరేణి స్టేడియం గ్రౌండ్ వద్ద గల నెహ్రూ విగ్రహం, న్యూ అశోక్ టాకీస్ బ్యాంకు పక్కనగల, ఇందిరా గాంధీ విగ్రహాల వల్ల ప్రయాణికులకు వాహనదారులకు అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఆటంకం,లేకుండా,, కొత్త కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చివేశారని, ఎంపీకిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు, అంతేకాకుండా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, రామగుండం మజీద్ టర్నింగ్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, కూల్చివేసేందుకు (తొలగించేందుకు) అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ దళిత వ్యతిరేకులుగా మారుతున్నారని ఎంపీ గడ్డ వంశీకి ఫిర్యాదు చేశారు, దళిత యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో, వైయస్ రాజశేఖర్ రెడ్డి మాదిగ మాదిగ ఉప కులాలు వరంగా భావించే, లెదర్ ఇండస్ట్రీని అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేస్తే దానిని చేపల చెరువు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు, అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేస్తూ, దళితుల ఉపాధి అవకాశాలకు, ఉపయోగపడే లెదర్ ఇండస్ట్రీని, చెరువుగా మార్చేందుకు, కొంతమంది, ప్రభుత్వ అధికారులు,దళిత వ్యతిరేకులుగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు, ఈమెరకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి స్పందించారు, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రధానంగా గోదావరిఖని ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించవద్దంటూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు, ఎంపీ, గడ్డం వంశీకృష్ణ కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు, మంతెన లింగయ్య పాల రాజేశం, బత్తుల శంకర్, ఇరుగురాల కిష్టయ్య, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ లు కృతజ్ఞతలు తెలిపారు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో దళిత వ్యతిరేక అధికారుల తీరుపై మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి,లక్ష్మణ్ కుమార్, చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నీ కూడా కలిసి వినతి పత్రాలు అందజేస్తామన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**-అదనపు కలెక్టర్ డి.వేణు**
**-తొలి రోజు 99.87% మంది విద్యార్థులు హాజరు**
**-10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి ,) మార్చి- 21:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు రామగిరి మండలం లోని వాణి హై స్కూల్ పదవ తరగతి పరీక్ష సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి పరీక్షలకు 7 వేల 388 మంది విద్యార్థులు హాజరు కానుండగా 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. జిల్లాలో మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్ష జరిగిందని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 15 సెంటర్లను, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 6 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. మొదటిరోజు పరీక్షకు 7388 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7379 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.87% హాజరు శాతం ఉందని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్ నిరంక లతకు

# క్యాన్సర్ సంబంధిత వ్యాధి

**-ఆపరేషన్ కు అప్పులు చేసి ఇప్పటికే 8 లక్షల ఖర్చు**
**-మరొక ఆపరేషన్ కు లక్షలు కావాలి**
**- దాతల సహాయం కోసం ఎదిరిచూస్తున్న ఆ నిరుపేద కుటుంబం**



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట మార్చి 21 :** రెక్కాడితేగాని, డొక్కాడని, నిరుపేద దళిత కుటుంబం వారిది ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామం గత 15 సంవత్సరాల నుండి ఆశా వర్కర్ గా విధులు నిర్వర్తిస్తున్న నిరంక లత గత కొన్ని నెలలుగా క్యాన్సర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇప్పటికే దాదాపు 8 లక్షల రూపాయల వరకు అప్పులుచేసి ఖర్చు చేశారు, మరో ఆపరేషన్ ఆమే కు అవసరమని డాక్టర్లు చెప్పారు.ఆమే భర్త కూలీగా పనిచేస్తాడు చేతిలో చిల్లి గవ్వ కూడా లేని దీనావస్థలో ఉన్న ఆ నిరుపేద కుటుంబానికి దాతలు ఇన్ని రోజుల నుండి దుమాల గ్రామానికి ఆశా వర్కర్ గా సేవలు అందించినందున నీరంక లత కు తోచిన విధంగా దుమాల గ్రామ దాతలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కాంగ్రేస్ పార్టీ నాయకులు కదిరే శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఫోన్ పే నెంబర్ ద్వారా 9441391227 పాత పెల్లి మనోజ్. 8498873575 సెల్ నెంబర్ కు దాతలు ఆర్థిక సహాయం అందించండి అని ఆయన కోరారు,

### జనగామ జిల్లాకు

# సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 21.** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు కోలనరసగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కమాన్ పూర్ మండలం నుండి జనగామ కు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం నాయకులు తరలి వెళ్లారు.జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించ తలబెట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి గౌడ సంఘం నాయకులు తరలి వెళ్లడం జరిగింది. జనగామ జిల్లాలో జరిగిన ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన నాయకులు దీక్షలు కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సాగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన



హామీలో భాగంగా జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన గీతా కార్మికులకు పదివేల పది లక్షల ఎక్స్గ్రేషియా వెంటనే అమలు చేసి గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా విడుదల చేసి తాడిచెట్టు ప్రమాద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది . దాంతోపాటు గత ప్రభుత్వం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి అందించిన గీతా కార్మికులకు తక్షణ ఆర్థిక సహాయం కింద వచ్చే మొత్తము గాయపడ్డ వారికి 15000 అదేవిధంగా మరణించేవారికి వచ్చే 25 వేల రూపాయలను కార్యక్రమాన్ని పునరుద్ధరించి గీతా కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దాంతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన మరో కార్యక్రమం గ్రామాల్లో బెల్ట్ షాపులు త్వరలో నిషేధించి గీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈరోజు జరిగిన సమావేశంలో తీర్మానం ప్రకారం ఏప్రిల్ 2 సర్వాయి పాపన్న వర్ధంతి లోపు సర్వాయి పాపన్న జిల్లా ప్రకటించకుంటే గౌడ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడగొని బుచ్చయ్య గౌడ్ , రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కోల నర్సగౌడ్ ,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల శారద గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి ఇల్లంతా అంజిబాబు గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లర్ల కొమురయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానంద గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్ పెద్దపల్లి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భూషణవేన అఖిలేష్ గౌడ్ జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్ జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్ జిల్లా నాయకులు పంజాల రవి గౌడ్ పాల్గొని ఒకరోజు దీక్ష కార్యక్రమంలో కూర్చోవడం జరిగింది కార్యక్రమం అనంతరం దీక్ష నిర్వాహకులు అంబాల నారాయణ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులకు నిమ్మరసం ఇచ్చే దీక్ష నిర్మించడం జరిగింది.